# 'ఉల్లేపల్లి-మన్నెగూడెం' బ్రిడ్జి నిర్మాణానికి రూ. 15కోట్లు మంజూరు

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



ఉల్లేపల్లి- మన్నెగూడెం మధ్య ఆకేరు వాగు

మరిపెడ, అక్టోబర్ 15: ఉల్లేపల్లి-మన్నెగూడెం గ్రామాల మధ్య ఆకేరు వాగుపై సీఎం కేసీఆర్ ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.15కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో మరిపెడ, చిన్నగూడూరు మండలాల రైతులు సాగు పనులకు వెళ్లేదుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టెండర్లు పూర్తి చేసుకొని పనులు ప్రారంభం కానుండడంతో ఇరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

తొర్రూరు, అక్టోబర్ 15: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని లయన్స్ రీజియన్ చైర్‌పర్సన్ వీ శారద, జోన్ చైర్‌పర్సన్ ఎస్ నాగవాణి అన్నారు. ఆదివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజానికి ఎందరినో గొప్ప నాయకులను, ఉత్తమ పౌరులను తీర్చిద్దారన్నారు. టీ శేషవల్లి, పీ తిరుమలేశ్, చీకటి వెంకన్న, కోట వెంకటేశం, బీ విజయలక్ష్మి, కే గీత, ఏ అజయ్, తోట రమేశ్, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు పొందిన కే అనంతరెడ్డి, చింతల సురేశ్, పులి ముత్తిలింగంను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పోరెడ్డి వినోద్‌రెడ్డి, కార్యదర్శి చింతల సురేశ్, కోశాధికారి వేలిదే సురేశ్‌కుమార్, చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్‌రెడ్డి, పాఠశాలల హెచ్‌ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, బుదారపు శ్రీనివాస్, బీవీ రావు, టీచర్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్ యాకయ్య, కిషన్‌నాయక్, బాతుక బుచ్చిరామయ్య, గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల బ్రహ్మానందరెడ్డి, కొలుపుల వీరన్న, సీహెచ్ రామయ్య, పులి ముత్తిలింగం, ఇల్లందుల శ్రీనివాస్, సీహెచ్ స్వామి, సీహెచ్ శ్రీనివాస్, ఎద్దు వెంకన్న, వాసిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



సీజ్ చేసిన మద్యం బాటిళ్లు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

డీఎస్పీ వెంకటేశ్వరబాబు

దంతాలపల్లి, అక్టోబర్ 15: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. దంతాలపల్లి పోలీసుల అధ్వర్యంలో దాట్ల గ్రామంలో బెల్టు షాపులపై ఆదివారం దాడులు చేశారు. రూ.89వేల విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. అనంతరం డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో మద్యం విక్రయించవద్దన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. అదేవిధంగా వాల్య తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 40 లీటర్ల గుడుంబా, క్వింటా నల్లబెల్లం, 10కిలోల పటికను సీజ్ చేసి బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ సత్యనాయరణ, ఎస్సై రమేశ్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మద్యం బాటిళ్లు స్వాధీనం.. ఒకరిపై కేసు**

పెద్దవంగర, అక్టోబర్ 15: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పీ రాజు ఆదివారం తెలిపారు. బావోజీ తండా జీపీ పరిధిలోని కిష్టు తండాకు చెందిన నునావత్ జ్యోతి అక్రమంగా మద్యం అమ్ముతున్నదని సమాచారం రావడంతో దాడి చేసి రూ.89,510 విలువ చేసే మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. దాడిలో సిబ్బంది రాజారాం, ఈర్యా, శ్రీనివాస్, సురేశ్, విజయ్‌కుమార్, అనిత, ప్రశాంత్ ఉన్నారు.

## మిర్చి తోటలను పరిశీలించిన నాయకులు

డోర్నకల్, అక్టోబర్ 15: వెన్నారం, బూర్గుపాడు, చిల్కోడు గ్రామాల్లో మిర్చి తోటలను ఆదివారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. గుబ్బ రోగంతో మొక్కలు చనిపోతున్నాయని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, కొండయ్య, దేవేందర్, ఉపేందర్, రమేశ్ పాల్గొన్నారు.



మిర్చి తోటలను పరిశీలిస్తున్న నాయకులు

## కార్మికులకు అండగా మజ్దూర్ యూనియన్

డోర్నకల్, అక్టోబర్ 15: కార్మికులకు అండగా మజ్దూర్ యూనియన్ ఉంటుందని యూనియన్ డివిజనల్ సెక్రటరీ రవీందర్ అన్నారు. ఆదివారం డోర్నకల్ మజ్దూర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీఎస్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ బలపర్చిన ప్యానల్‌ను గెలిపించాలన్నారు. ఎస్‌సీఆర్ డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజా బాబా, బ్రాంచ్ సెక్రటరీ అంజయ్య, చైర్మన్ చరణ్‌నాయక్, ట్రెజరర్ శోభన్‌ప్రసాద్, వీరన్న, కరణ్ సింగ్, నాగ చైతూ, సుందరయ్య, బాలాజీ, రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

## పొట్టదశకు వచ్చిన వరి

మరిపెడ, అక్టోబర్ 15: కర్షకుల కష్టం ఫలించింది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని కాల్వల ద్వారా సమృద్ధిగా పారించడంతో పాటు వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందుతున్న తరుణంలో ఈ ఏడాది వరిసాగు అశాజనకంగా సాగింది. మరిపెడ సబ్ డివిజన్ పరిధిలో 20వేల హెక్టార్లలో వరి సాగవుతున్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో పంట ముందస్తుగా పొట్టదశకు రావడంతో అన్నదాతలు ఆనందంలో మునిగిపోయారు.

పొట్టదశకు వచ్చిన వరి పంట





డోర్నకల్‌లో బెంచ్ ప్రెస్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

## ఐదు జిల్లాల బెంచ్ ప్రెస్ పోటీలు ప్రారంభం

డోర్నకల్, అక్టోబర్ 15 : డోర్నకల్ భారత్‌వీర్ వ్యాయామ శాల ఆధ్వర్యంలో మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల బెంచ్ ప్రెస్ పోటీలను ఆదివారం జైన్ భవన్‌లో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ క్రీడాలకు పుట్టినిల్లు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు బెంచ్ ప్రెస్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్ కాలా సురేందర్ కుమార్ జైన్, కోచ్ మండలోజు సుధాకర్, పవర్ లిఫ్టింగ్ స్టేట్ అసోసియేషన్ వైస్ చైర్మన్ మల్లేశ్, కొత్త రాంబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ మహబూబ్ సుబానీ ఉర్సుకు ఆహ్వానం


మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15: మండలంలోని బేతోలు గ్రామంలో ఈనెల 26న హజ్రత్ మహబూబ్ సుబానీ దర్గా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేశారు. చాదర్ సందల్ ఖాందిల్ దర్గా వద్ద ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ రూ.10 వేలు విరాళంగా అంద చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, ఇమ్రాన్, షరీఫ్, యాకూబ్, రఫీ, పాషా, జహీర్ పాల్గొన్నారు.



రామ్మోహన్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న గ్రామస్తులు

## తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా నరేశ్

బయ్యారం, అక్టోబర్ 15: ఆదివాసీ పోరాట హక్కుల సమితి (తుడుం దెబ్బ) మండల అధ్యక్షుడిగా కొర్స నరేశ్ ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, ఉపాధ్యక్షుడు ఈసం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోనక కోటేశ్వరరావు, జారి సాగర్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లబోయిన జంపయ్య, వట్టం నాగేంద్రబాబు, కార్యదర్శిగా కిసిందర్, కోశాధికారిగా బంగారు కృష్ణ, గౌరవ సలహాదారుగా జారే బాలకృష్ణ, పూణేం మంగయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా వర్స బాబురావు, ప్రచార కార్యదర్శిగా శ్రీను, మహిళా అధ్యక్షురాలిగా చుంచు రామాంజలి, సభ్యులుగా సమ్మయ్య, సురేశ్, వెంకన్న, రామ్మూర్తి, నవీన్, బాబురావు శ్రీను, వెంకన్న, పాపారావు సురేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ పొడుగు శ్రీనాథ్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల హక్కులకు భంగం కలుగుతున్నదని, రక్షించాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడిపై ఉందన్నారు. అందుకు అనుగుణంగా నూతన కమిటీ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు తాటి మధు, బొల్లి సారయ్య, లింగాల కిరణ్ పాల్గొన్నారు.



తుడుందెబ్బ మండల నూతన కమిటీ సభ్యులు

## బాధితులకు ఉషా దయాకర్‌రావు పరామర్శ

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 15 : మండలంలోని గూడూరు, మల్లంపల్లి, పాలకుర్తి, పెద్ద తండా కే, కొండాపురం గ్రామాల్లో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్‌రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ యాకాంతారావు, ఐలోని, విజయ్‌కుమార్, పీ వెంకన్న, దేవా, సురేశ్, కర్ణాకర్ రెడ్డి, ఏలేంద్ర, వెంకన్న, శ్రీపాల్, రామస్వామి, యాకయ్య ఉన్నారు.